చదువు

10

■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

మంగళవారం మార్చి 21, 2023

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

బెల్-ఘజియాబాద్‌లో ఇంజినీర్ ఖాళీలు

ఘజియాబాద్‌లోని భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) 38 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. ట్రెయినీ ఇంజినీర్ (12 పోస్టులు): బీఈ/ బీటెక్/ ఇంజినీరింగ్ డిగ్రీ (కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్), ఏడాది పని అనుభవం ఉండాలి.

వయసు: 28 ఏళ్లు మించకూడదు. **దరఖాస్తు ఫీజు:** రూ.177.

2. ప్రాజెక్ట్ ఇంజినీర్ (26 పోస్టులు): బీఈ/ బీటెక్/ ఇంజినీరింగ్ డిగ్రీ (కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్), 2 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

వయసు: 32 ఏళ్లు మించకూడదు. **దరఖాస్తు ఫీజు:** రూ.472.

ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.03.2023.

వెబ్‌సైట్: https://bel-india.in/

ఆర్ఈసీ లిమిటెడ్‌లో..

భారత ప్రభుత్వరంగ సంస్థ మహారత్న విభాగంలోని ఆర్ఈసీ లిమిటెడ్ 125 వివిధ రకాల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: జనరల్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, ఆఫీసర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ మేనేజర్ తదితరాలు.

విభాగాలు: అడ్మిన్, సీసీ, లా, సెక్రటేరియల్, రాజ్‌భాష, సీఎస్, ఐటీ, హెచ్ఆర్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో డిగ్రీ/ గ్రాడ్యుయేషన్/ బీటెక్/ బీఈ/ డిప్లొమా/ సీఏ/ సీఎంఏ/ ఇంటిగ్రేటెడ్ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ/ ఎంసీఏ/ ఎంటెక్/ ఎంఈ/ ఎంబీఏ/ పీజీ. **పని అనుభవం:** కనీసం 3-21 ఏళ్ల పని అనుభవం ఉండాలి. **వయసు:** 33-55 ఏళ్లు ఉండాలి.(ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థులకు 3 ఏళ్ల వయసులో సడలింపు)

ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.1000.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15.04.2023.

వెబ్‌సైట్: https://recindia.nic.in/careers

ఐఐఎంలో నాన్ టీచింగ్ కొలువులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) రాయ్‌పూర్ ఒప్పంద ప్రాతిపదికన 31 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ హెడ్, క్యాంపస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: 01 ★ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 01 ★ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 11 ★ కార్పొరేట్ రిలేషన్స్ ఆఫీసర్: 01 ★ సీనియర్ ఇంజినీర్ (సివిల్): 01 ★ సీనియర్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్): 01 ★ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 04 ★ అసిస్టెంట్ సిస్టమ్స్ మేనేజర్: 01 ★ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్: 01 ★ జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 09

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.

ఎంపిక: రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.500 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు).

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05-04-2023.

వెబ్‌సైట్: https://iimraipur.ac.in/

ఐసీఎస్ఐలో 40 సీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్‌లు

న్యూదిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ).. 40 సీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: మెంబర్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా. సంబంధిత రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం.

వయసు: 01.03.2023 నాటికి 31 సంవత్సరాలు మించకూడదు.

పని ప్రదేశం: సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, మనేసర్, హరియాణా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28.03.2023.

వెబ్‌సైట్: http://www.icsi.in/recruitmentcrc/

ప్రవేశాలు

ఏపీ పీజీఈసెట్-2023

ఏపీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2023 నోటిఫికేషన్ విడుదలయింది. దీనిలో అర్హత సాధించిన అభ్యర్థులకు వివిధ పీజీ కోర్సుల్లో మొదటి ఏడాది ప్రవేశాలు కల్పిస్తారు.

అందిస్తున్న పీజీ కోర్సులు: ఎంటెక్, ఎంఫార్మసీ, ఫార్మ్ డీ.

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీటెక్/ బీఫార్మసీ ఉత్తీర్ణత. చివరి ఏడాది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

★ గేట్/ జీప్యాట్ అర్హత సాధించిన అభ్యర్థులకు విడిగా నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

ఎంపిక: ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: ఓసీ అభ్యర్థులు రూ.1200, బీసీ అభ్యర్థులు రూ.900, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులు రూ.700 చెల్లించాలి.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 21.03.2023 నుంచి.

దరఖాస్తులకు చివరి తేదీ: 30.04.2023.

రూ.5000 ఆలస్య రుసుంతో చివరి తేదీ: 14.05.2023.

ఏపీపీజీఈసెట్ తేదీ: 28.05.2023 నుంచి 30.05.2023.

వెబ్‌సైట్: https://cets.apsche.ap.gov.in/

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
చదువు, ఈనాడు కార్యాలయం,
అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

విదేశాలకు వెళ్లి చదవాలనుకునే విద్యార్థులను యూఎస్‌ఏ తర్వాత అంతగా ఆకర్షిస్తోంది యునైటెడ్ కింగ్‌డమ్. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ యూనివర్సిటీల్లో చాలా సంస్థలు యూకేలో ఉన్నాయి. అంతేకాదు... అక్కడ ఇంటర్నేషనల్ స్టూడెంట్ సొసైటీలు సైతం ఉన్నాయి. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా అవి వారికి అండగా ఉంటాయి. ఇంకా యూకేలో ఉన్నత విద్య గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందామా?

యూకే ప్రస్తుతం అధికశాతం విద్యార్థులు ఎంచుకుంటున్న టాప్ కోర్సులు

« ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ « మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ « కంప్యూటర్ సైన్స్ « ఇంజినీరింగ్ « ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్

యూకే పిలుస్తోంది!

ఇతర దేశాలతో పోల్చుకుంటే యూకే యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందడం కాస్త తేలిక అనే చెప్పాలి. ఒక్కసారి సీటు తెచ్చుకుంటే... అక్కడకు వెళ్లి, అన్నీ అమర్చుకుని కుదురుకునే వరకూ యూనివర్సిటీ విద్యార్థికి సహాయకారిగా ఉంటుంది. తక్కువ సమయంలోనే డిగ్రీ అందుకునే అవకాశాలు ఇక్కడ ఎక్కువ. అకడమిక్ నాణ్యతకు ఇక్కడి విద్యాసంస్థలు పేరు పొందాయి. అంతర్జాతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, గ్రాంట్లు పొందే అవకాశాలున్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే వీసా సులభంగా దొరుకుతుంది. సాంస్కృతికపరంగానూ ఎన్నో భిన్నత్వాలు కనిపిస్తాయి. చదువుకుంటూ పార్ట్ టైమ్ ఉద్యోగం చేయవచ్చు.

ఫీజు

అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు ఫీజు రూ.15 లక్షల నుంచి రూ.40 లక్షల వరకూ ఉంటుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు రూ.13 లక్షల నుంచి రూ.30 లక్షల వరకూ ఉంటుంది.

సన్నద్ధత

- యూకే విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం జీఆర్ఈ, శాట్ వంటివి అక్కర్లేదు.
- ఆంగ్లభాషా ప్రావీణ్య పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఐఈఎల్‌టీఎస్, టోఫెల్, పీటీఈ వంటి వాటిల్లో ఏదైనా ఒకదాన్ని ఎంచుకుని రాయవచ్చు.
- కొన్ని యూనివర్సిటీలకు ఈ ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ టెస్ట్ రాయాల్సిన అవసరం లేదు. ఎంచుకున్న వర్సిటీ ఆ స్కోరు అడుగుతుందో లేదో గమనించి దరఖాస్తు చేయాలి.

దరఖాస్తు

ఫాల్ ఇన్‌టేక్‌కు దరఖాస్తు చేయదలిచేవారు మార్చి నెలాఖరులోపు చేసుకోవడం మంచిది. అలాగే స్ప్రింగ్ ఇన్‌టేక్‌లో వెళ్లాలి అనుకునేవారు నవంబర్ ముగిసేలోగా దరఖాస్తు పెట్టుకోవాలి. సమ్మర్ ఇన్‌టేక్ దరఖాస్తు గడువు ఏప్రిల్‌తో ముగుస్తుంది.

ప్రవేశాలు

యూకేలో ప్రధానంగా రెండు ఇన్‌టేక్స్ ఉన్నాయి.

▲ ఫాల్ ఇన్‌టేక్ - సాధారణంగా ఆగస్టులో ప్రారంభమై సెప్టెంబరుతో ముగుస్తుంది. ఇది అతిపెద్ద ఇన్‌టేక్. ఈ సమయంలోనే అకడమిక్ సంవత్సరం ప్రారంభమవుతుంది. అన్ని కోర్సులూ అందుబాటులో ఉంటాయి.

▲ స్ప్రింగ్ ఇన్‌టేక్ - జనవరిలో ప్రారంభమవుతుంది. చాలావరకూ కోర్సులు ఈ సమయంలోనూ ప్రారంభం కావడంతో దీన్ని కూడా ప్రధానమైన ఇన్‌టేక్‌గా చెబుతారు.

▲ ఇవేకాకుండా సమ్మర్ ఇన్‌టేక్ కూడా ఉంటుంది. ఈ సమయంలో కొన్ని కోర్సులు మాత్రమే ఉండటం వల్ల దీన్ని చిన్న ఇన్‌టేక్‌గా చెబుతారు.

యూనివర్సిటీలు - కోర్సులు

యూకేలో దాదాపు 130 యూనివర్సిటీలున్నాయి. ఇందులో ఏది ఎంచుకోవాలన్నా ఒకసారి అన్నీ ఆలోచించుకోవాలి. నిర్దిష్ట అంశాలను బట్టి ఈ వర్సిటీలను కొన్ని రకాలుగా చెప్పుకోవచ్చు.

▲ **సంప్రదాయ యూనివర్సిటీలు :** ఇవి 16వ శతాబ్దానికి ముందు ఏర్పాటుచేసినవే కాదు.. అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉన్నవి కూడా. చారిత్రక కట్టడాలకు, అప్పటి తరహా క్యాంపస్‌లకు ప్రసిద్ధి. ప్రధానంగా సైన్స్, ఫిలాసఫీ, థియాలజీ కోర్సులపై దృష్టి సారిస్తున్నాయి.

▲ **ఆధునిక వర్సిటీలు :** ఇవి ఎప్పుడో ఏర్పాటు చేసినా, ఈ మధ్యనే యూనివర్సిటీ గుర్తింపు పొందినవి. ఇతర సంస్థలతో పోలిస్తే చిన్నవి, పట్టణాలు - చిన్నపాటి నగరాల్లో ఉండేవి. అయితే వీటికుండే బలాలతో పోటీని తట్టుకుంటూ మంచి పేరు సంపాదించుకున్నాయి.

▲ **రస్సెల్ గ్రూప్ వర్సిటీలు :** యూకేలో ఉన్న టాప్ 24 బ్రిటిష్ రిసెర్చ్ యూనివర్సిటీల సమూహం ఇది. ఇందులో కొన్ని సంప్రదాయ వర్సిటీలు కూడా ఉన్నాయి. ఇవి ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులను అత్యున్నతంగా తీర్చిదిద్దడంలో ముందంజలో ఉన్నాయి.

వీసా ప్రక్రియ సమయం

« యూకే వీసా కోసం దాదాపు 2 నుంచి 6 వారాల సమయం పట్టొచ్చు. ఇది ఒక్కో దరఖాస్తుకు ఒక్కోలా ఉంటుంది.
« 'ప్రయారిటీ సర్వీసెస్'ను ఉపయోగించుకుని త్వరగా వీసా పొందేందుకు కొంత అదనపు రుసుము చెల్లిస్తే ఇంకా వేగంగా వీసా పొందవచ్చు. 5 వ్యాపార దినాల్లో వీసా అపాయింట్‌మెంట్ ఇస్తారు.
« మరుసటి రోజే అందేలా 'సూపర్ ప్రయారిటీ' సర్వీసెస్ కూడా అందుబాటులో ఉన్నాయి.

ఉద్యోగావకాశాలు

డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ... ఇలా యూకేలో ఏ చదువు పూర్తిచేసినా పీఎస్‌డబ్ల్యూ వీసాకు దరఖాస్తు చేయడానికి వీలుంటుంది. డిగ్రీ, పీజీ విద్యార్థులందరికీ తొలుతగా రెండేళ్ల పని అనుమతి లభిస్తుంది.

వెళ్లేముందు...

« అక్కడికి వెళ్లే ముందే ట్యూషన్ ఫీజు చెల్లించేయడం మంచిది. « వసతి ఏర్పాట్లలో తొలుత వచ్చినవారికి ప్రాధాన్యం ఉండటం వల్ల ముందే అంతా సిద్ధం చేసుకోవాలి.
« వెళ్లే ముందే ఫారెక్స్, కార్డ్స్ ఏర్పాటు చేసుకోవాలి.
« సీఏఎస్ లెటర్ అందగానే విమాన టికెట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు తక్కువ ధరకు లభించడమే కాకుండా లగేజ్ దగ్గర ఇబ్బంది లేకుండా ఉంటుంది.
« ఇమిగ్రేషన్ దగ్గర అవసరమైతే చూపించేందుకు అకడమిక్, ఫైనాన్షియల్, సీఏఎస్ లెటర్లు దగ్గర ఉంచుకోవాలి.

దరఖాస్తు ప్రక్రియ

ఎక్కడ చేరాలో నిర్ణయించుకున్నాక వీలైనంత త్వరగా దరఖాస్తు పంపాలి. ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ టెస్ట్ స్కోర్, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ లెటర్, లెటర్ ఆఫ్ రికమెండేషన్ సహా అన్నీ పంపితే విద్యార్థికి అన్‌కండిషనల్ ఆఫర్ లెటర్ అందుతుంది. ఒకవేళ ఏవైనా డాక్యుమెంట్లు లేకపోతే కండిషనల్ ఆఫర్ లెటర్ అందుతుంది. అప్పుడు మళ్లీ అన్ని డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. అలా అన్‌కండిషనల్ ఆఫర్ లెటర్ వచ్చిన విద్యార్థులు యూనివర్సిటీ నిర్వహించే 'క్రెడిబిలిటీ ఇంటర్వ్యూ'కి హాజరుకావాలి. అందులో నెగ్గితే విద్యార్థి సంస్థ చెప్పిన కొంత మొత్తం ఫీజు ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఫైనాన్స్, మెడికల్ రిపోర్టులు సీఏఎస్ లెటర్ కోసం పంపాలి. సీఏఎస్ అంటే విద్యార్థిని యూనివర్సిటీలోకి తీసుకున్నట్లుగా వచ్చే నిర్ధారణ పత్రం. వీసాకు దరఖాస్తు చేయడానికి ఈ డాక్యుమెంట్ తప్పనిసరి.

వీసా సన్నద్ధత: సీఏఎస్ లభించిన తర్వాత విద్యార్థి వీసాకు దరఖాస్తు చేయాలి. ఇదంతా ఆన్‌లైన్ ప్రక్రియ. యూనివర్సిటీకి ఇచ్చిన మొత్తం అకడమిక్, ఫైనాన్షియల్ డాక్యుమెంట్లు అన్నీ వీఎఫ్ఎస్ (వీసా ఫెసిలిటేషన్ సర్వీసెస్)కు కూడా వెరిఫికేషన్ కోసం పంపాలి. అవి అప్రూవ్ అయితే విద్యార్థి పాస్‌పోర్ట్ స్టాంపింగ్‌కు వెళ్తుంది.

– **భుభకర్ ఆలపాటి**
ఫౌండర్, డైరెక్టర్
గ్లోబల్ ట్రీ

ఆ సర్టిఫికెట్లు చెల్లవా?

తెలంగాణలోని ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రంలో చదివాను. ఇక్కడ వందకు పైగా ఇలాంటి కేంద్రాలు నడిపించారు. ఇప్పుడు టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్లో ఆ సర్టిఫికెట్లు చెల్లవంటున్నారు. పరిష్కారం ఏమిటి?
- విజయ్

నిబంధనల ప్రకారం, ఏ యూనివర్సిటీ అయినా యూజీసీకి చెందిన డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) జారీ చేసే నిర్దేశాలకు లోబడి దూరవిద్య కోర్సులను నిర్వహించాలి. ఈ బ్యూరో నియమావళి ప్రకారం- ఏ యూనివర్సిటీ అయినా దాని భౌగోళిక పరిధిలోనే స్టడీ సెంటర్‌లను నిర్వహించాలి. తదనుగుణంగా వివిధ రాష్ట్రాల విశ్వవిద్యాలయాలకు సంబంధించిన స్టడీ సెంటర్‌లను రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా మూసివేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కూడా తెలంగాణలో ఉన్న స్టడీ సెంటర్‌లను 2020 నుంచీ మూసివేసింది. 2013లో యూజీసీ పబ్లిక్ నోటీస్ ద్వారా యూనివర్సిటీలు/ డీమ్డ్ టుబి యూనివర్సిటీలు ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షల చట్టబద్ధతపై స్పష్టతనిచ్చింది. ఇదే విషయంపై గతంలో వివిధ రాష్ట్రాల హైకోర్టులు.. యూనివర్సిటీలు ఇచ్చే దూరవిద్య డిగ్రీలు యూజీసీ నిబంధనలకు లోబడే ఉండాలంటూ తీర్పులిచ్చాయి. ఈ విషయంపై కోర్టు తీర్పుల గురించి మరిన్ని వివరాలకోసం 'ఇండియన్ కానూన్' వెబ్‌సైట్‌ను సందర్శించండి. 2013 నుంచి 2020 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఏఎన్‌యూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్‌లో చదివి, డిగ్రీ పొందినవారి సర్టిఫికెట్‌లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నియామకాల్లో చెల్లుబాటు గురించి చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలు యూజీసీని కోరుతూ లేఖలు రాశాయి. నిర్ణయం వచ్చేవరకు వేచి ఉండకుండా అవకాశం ఉంటే మరో డిగ్రీని యూజీసీ డెబ్ నిబంధనలను పూర్తిగా అమలుచేస్తున్న యూనివర్సిటీల దూరవిద్య ద్వారా చేసే ప్రయత్నం చేయండి.

- ప్రా. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌లో కొలువులు

అణుశక్తి విభాగానికి చెందిన 'న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్' (హైదరాబాద్) అర్ధ శతాబ్దానికి పైగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. అటామిక్ ఎనర్జీ, ఇండియన్ నేవీ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఇతర రక్షణ సంస్థలతో పాటు.. కెమికల్ ఫెర్టిలైజర్, బాల్ బేరింగ్ పరిశ్రమలకూ తన ఉత్పత్తులను అందిస్తోంది. తాజాగా ఈ సంస్థ 124 పోస్టులతో ఉద్యోగ నియామక ప్రకటనను విడుదల చేసింది.

ప్రిలిమినరీ టెస్ట్, అడ్వాన్స్ టెస్ట్, ఫిజికల్ అసెస్‌మెంట్ టెస్ట్, కమాండ్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ, డ్రైవింగ్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఖాళీలు: 1) చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ-01, 2) టెక్నికల్ ఆఫీసర్/సి (కంప్యూటర్స్)-03; 3) డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ-02; 4) స్టేషన్ ఆఫీసర్/ఎ-07; 5) సబ్-ఆఫీసర్/బి-28; 6) డ్రైవర్-కమ్-పంప్ ఆపరేటర్-కమ్ ఫైర్‌మ్యాన్/ఎ- 83 పోస్టులు ఉన్నాయి. వీటిల్లో 10 పోస్టులను ఎక్స్-సర్వీస్‌మెన్‌కు కేటాయించారు.

వయసు: 1) చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ పోస్టుకు 40 సంవత్సరాలు మించకూడదు 2) టెక్నికల్ ఆఫీసర్/సి (కంప్యూటర్స్) పోస్టుకు 35 ఏళ్లు 3) డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ పోస్టుకు 40 సంవత్సరాలు 4) స్టేషన్ ఆఫీసర్/ఎ పోస్టుకు 40 ఏళ్లు 5) సబ్-ఆఫీసర్/బి పోస్టుకు 40 సంవత్సరాలు 6) డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ కమ్ ఫైర్‌మేన్ పోస్టుకు 27 ఏళ్లు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, దివ్యాంగులకు 10 ఏళ్ల సడలింపు ఉంటుంది.

టెక్నికల్ ఆఫీసర్ పోస్టుకు తప్ప.. మిగతా అన్ని పోస్టులకూ అభ్యర్థులకు తగిన శారీరక ప్రమాణాలు ఉండాలి. ఎత్తు 165 సెం.మీ., బరువు 50 కేజీలు, ఛాతీ 81 సెం.మీ, గాలి పీల్చిప్పుడు 86 సెం.మీ. ఉండాలి. వర్ణ అంధత్వం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అనర్హులు.

దరఖాస్తుకు చివరి తేదీ: 10.04.2023

వెబ్‌సైట్: www.nfc.gov.in

ఎవరు అర్హులు?

1. చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ పోస్టుకు 10+2/తత్సమాన పరీక్ష 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి. దీంతోపాటుగా నాగ్‌పుర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ నుంచి డివిజినల్ ఆఫీసర్స్ కోర్సు పాసై, 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఆరేళ్లు డీసీఎఫ్ఓగా పనిచేయాలి. లేదా ఫైర్ ఇంజినీరింగ్ బీఈని 60 శాతం మార్కులతో పాసవ్వాలి. వీరికి 8 ఏళ్ల అనుభవం ఉండాలి. ఆరేళ్లు డీసీఎఫ్ఓగా పనిచేయాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. ఫైర్ ఇంజిన్, పంప్స్, ఇతర ఫైటింగ్ సామగ్రి వాడకం, నిర్వహణ తెలిసి ఉండాలి.

2. టెక్నికల్ ఆఫీసర్/సి (కంప్యూటర్స్) పోస్టుకు బీఈ/ బీటెక్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్/టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ సైన్స్/ ఇంజినీరింగ్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్/టెక్నాలజీ, కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ నెట్‌వర్కింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్/ టెక్నాలజీ అండ్ ఇన్ఫర్మేషన్.. మొదలైన ఏ శాఖలోనైనా బీఈ/బీటెక్ పాసవ్వాలి. లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ .. మొదలైన ఏ శాఖలోనైనా బీఈ/బీటెక్ పాసవ్వాలి. ప్రోగ్రామింగ్, డేటాబేస్, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు.

3. డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ పోస్టుకు 10+2/తత్సమాన పరీక్ష 50 శాతం మార్కులతో పాసవ్వాలి. నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్, నాగ్‌పుర్ నుంచి డివిజినల్ ఆఫీసర్స్ కోర్సు పాసవ్వాలి. స్టేషన్ ఆఫీసర్‌గా ఆరేళ్ల అనుభవం ఉండాలి. లేదా ఫైర్ ఇంజినీరింగ్ బీఈ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. స్టేషన్ ఆఫీసర్‌గా రెండేళ్ల అనుభవం ఉండాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, ఫైర్ ఇంజిన్‌లు, ఫైర్ పంప్‌లు, ఇతర ఫైర్‌ఫైటింగ్ సామగ్రి వినియోగం, నిర్వహణలో పరిజ్ఞానం ఉండాలి.

4. సబ్-ఆఫీసర్/బి పోస్టుకు 10+2/ తత్సమాన పరీక్ష 50 శాతం మార్కులతో పాసవ్వాలి. నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్, నాగ్‌పుర్ నుంచి సబ్-ఆఫీసర్స్ కోర్సు పాసవ్వాలి. 12 ఏళ్ల అనుభవం ఉండి.. అందులో 5 ఏళ్లు లీడింగ్ ఫైర్‌మేన్‌గా పనిచేయాలి. లేదా 15 ఏళ్లు ఫైర్‌మేన్/ డ్రైవర్ కమ్ ఆపరేటర్‌గా పనిచేయాలి.

5. సబ్‌ఆఫీసర్/బి పోస్టుకు 10+2/ తత్సమాన పరీక్ష 50 శాతం మార్కులతో పాసవ్వాలి. నాగ్‌పుర్ నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ నుంచి సబ్-ఆఫీసర్స్ కోర్సు పూర్తిచేయాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు. 12 ఏళ్ల అనుభవం ఉండాలి. అందులో 5 ఏళ్లు లీడింగ్ ఫైర్‌మేన్‌గా పనిచేయాలి. లేదా ఫైర్ మ్యాన్/డ్రైవర్ కమ్ ఆపరేటర్‌గా 15 ఏళ్ల అనుభవం ఉండాలి.

6. డ్రైవర్-కమ్-పంప్ ఆపరేటర్-కమ్-ఫైర్‌మ్యాన్/ఎ పోస్టుకు 10+2/తత్సమాన పరీక్ష 50 శాతం మార్కులతో పాసవ్వాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు ఏడాది డ్రైవింగ్ అనుభవం ఉండాలి. ఫైర్ ఫైటింగ్ పరికరాల వాడకంలో సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి.

ఎంపిక ఎలా?

1. చీఫ్ ఫైర్ ఆఫీసర్/ఎ, డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్/ ఎ పోస్టుల అభ్యర్థులను ఫిజికల్ స్టాండర్డ్ టెస్టుకు పిలుస్తారు. అర్హత సాధిస్తే ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
2. టెక్నికల్ ఆఫీసర్/సి (కంప్యూటర్స్) పోస్టుకు దరఖాస్తుల సంఖ్యను బట్టి అవసరమైతే స్క్రీనింగ్/రాత పరీక్షను నిర్వహిస్తారు. అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌ను తయారు చేసి ఇంటర్వ్యూకు పిలుస్తారు.
3. స్టేషన్ ఆఫీసర్/ఎ పోస్టుకు అభ్యర్థులను ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్టుకు పిలుస్తారు. దీంట్లో అర్హత సాధించిన వాళ్లను ఫిజికల్ అసెస్‌మెంట్ టెస్ట్, కమాండ్ టెస్ట్‌కు పిలుస్తారు. విజయం సాధిస్తే ఇంటర్వ్యూకు పిలుస్తారు.
* సబ్ ఆఫీసర్/బి, డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ కమ్ ఫైర్‌మ్యాన్ పోస్టులకు దరఖాస్తు చేసినవారిలో అర్హతలున్న వారిని ఫిజికల్ స్టాండర్డ్ టెస్టుకు పిలుస్తారు. అర్హత సాధిస్తే ఫిజికల్ అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహిస్తారు.

స్టేజ్-2 (ప్రిలిమినరీ టెస్ట్): ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది. దీనికి 50 మార్కులు. మేధ మెటిక్స్-20, సైన్స్-20, జనరల్ అవేర్‌నెస్-10 ప్రశ్నలు వస్తాయి. సమయం గంట. సరైన సమాధానానికి 3 మార్కులు. తప్పు సమాధానానికి 1 మార్కు తగ్గిస్తారు.

స్టేజ్-3 (అడ్వాన్స్‌డ్ టెస్ట్): ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్‌లో ఉంటుంది. సమయం 2